ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు

9493175631, 9908327950

7989694528, 9440231967





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

బుధవారం, 24, జులై 2024 4 పేజీలు


## గాలి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక కేంద్ర బృందం వైద్యులకు సూచనలు



4లో..

# జిల్లా పాలనాధికారి ఆకస్మిక పర్యటన

### పాఠశాలలు, పీ.హెచ్.సీ పనితీరు పరిశీలన

4లో..

**సిరికొండ,జులై 23 ప్రజా జ్యోతి (ప్రతినిధి) :** మారుమూల ప్రాంతమైన సిరికొండ మండలంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పర్యటించి విస్తృత తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రజా పాలన సేవా కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాల తదితర వాటిని ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును నిశితంగా పరిశీలన జరిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను, వాల్గోట్ కలాన్ గ్రామంలోని జెడ్పి హైస్కూల్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు.



## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతాం

**ఆర్మూర్,జులై 23 (ప్రజా జ్యోతి )**





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ప్రజా పాలన లో పథకాలను ప్రతి ఒక్కరికి అందించేలా మండల అధికారులు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరచాలని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మండల సంబంధిత అధికారులను మంగళవారం మోర్తాడ్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా విచ్చేసి సందర్శించి పరిశీలించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఎంతవరకు ఆన్లైన్ చేశారని, జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా స్వయంగా సంబంధిత రిజిస్టర్లను, కంప్యూటర్లను కూడ జిల్లా అదనపు కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ప్రజా పాలనలో పథకాలు అమలు కాని వారికి, తెలియని వారికి సైతం తెలిసేలా గ్రామాల్లోని కార్యదర్శుల ద్వారా ప్రజా పాలన పథకాలు అందించేలా ప్రచారం చేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజా పాలన పథకాల దరఖాస్తులను స్వీకరించడంలో, ఆన్లైన్లో దరఖాస్తులను ఆన్లైన్ చేయడంలో, విధుల పట్ల, ప్రభుత్వ పథకాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మండల పరిషత్ సంబంధిత అధికారులకు హెచ్చరిస్తూ ఆదేశించారు. జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, మండల అభివృద్ధి అధికారిని తిరుమల, ఏ.పీ.వో. శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## లక్షలోపు రుణమాఫీ కానీ రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను కలిసి రుణమాఫీ పొందాలన్నారు

**ఆర్మూరు, జులై 23 (ప్రజా జ్యోతి)**


ఏరుగట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామంలో ఏరుగట్ల మండల ఏ.ఈ.ఓ. సాయి సచిన్ గ్రామపంచాయతీని సందర్శించి,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మొదటి విడత లక్ష రూపాయల రుణమాఫీ అందని రైతుల వివరాలను రైతులతో కలిసి సమాచారం సేకరించారు. లక్ష రూపాయలరుణమాఫీ ఎందుకు రాలేదని, రుణమాఫీ కానీ రైతుల వివరాలను ఏఈఓ సాయి సచిన్ఆన్లైన్లో చూసి తప్పులను రైతులకు వివరించారు. లక్ష రూపాయల రుణమాఫీలో రైతులకు సంబంధించిన వివరాల్లో పలు తప్పులు ఉన్నాయని, వెంటనే పూర్తిస్థాయి వివరాలను సరి చేయించుకోవాలని బట్టాపూర్ గ్రామ రైతులకు ఏఈఓ సాయి సచిన్ రైతులకు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి, కారోబార్, యువజన సంఘాల నాయకులు దయానంద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## గాలి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ కోసం ప్రత్యేక కేంద్ర బృందం

### వైద్యులకు సూచనలు

**నిజామాబాద్, జులై 23 ప్రజా జ్యోతి (బ్యూరో):**
ప్రభుత్వ ఆసుపత్రికి న్యూఢిల్లీ నుండి ప్రభుత్వ ఆసుపత్రులలో " గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణ" బృందం వచ్చారని నిజామాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రతిమ రాజ్ సూపరింటెండెంట్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.... గాలి ద్వారా సంక్రమించే వ్యాధులలో ప్రధానంగా క్షయ(టి.బి) ముఖ్యమైనదని ఇది దగ్గు, జలుబు ద్వారా మాత్రమే కాకుండా అంతర్గత అవయవాల తీవ్రతను బట్టి రావచ్చునని,అలాగే రాత్రిపూట చెమటలు, జ్వరం, దీర్ఘకాలిక దగ్గు, ఆకలి మందగించడం, నిద్రలేమి,బరువు తగ్గడం ఇలాంటి లక్షణాలను కలిగి ఉన్నప్పుడు కూడా క్షయవ్యాధి రావచ్చునని అలాంటి సందర్భంలో పరీక్షలు చేయించుకొని నిర్ధారణ చేసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా క్షయ వ్యాధి ఉన్నవారిలో డ్రగ్ రెసిస్టెన్సీ కారణంగా మళ్లీ పునరావృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా వీటన్నింటికీ ఆసుపత్రిలో చికిత్స ఉంటుందని ప్రజలు సరైన అవగాహనతో చికిత్సను చేయించుకోగలరని తెలిపారు.కేంద్రం నుంచి



వచ్చిన డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా 185 క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రాలలో నిజామాబాద్ ఒకటని,అందుకే ఇక్కడికి రావడం జరిగిందని తెలిపారు. నిజామాబాద్ జి జి హెచ్ లో క్షయ వ్యాధి నిర్మూలన పై తగిన చర్యల పైన సమీక్ష నిర్వహించామని తెలిపారు. మరియు డాక్టర్ ప్రతిమ రాజ్ అన్ని రకాల నియంత్రణ చర్యలను పాటిస్తున్నట్లు,ముఖ్యంగా సిబ్బందికి వ్యాక్సినేషన్ ఏర్పాటు చేయడం, ప్రతి

## ఎంపీ ఓ మారుతి బదిలీపై వెళ్తున్న ఉమ్మడి మండలాల సెక్రటరీలు ఘనంగా సన్మానించారు

**కోటగిరి, జులై 23, ప్రజా జ్యోతి.**

కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ మారుతి బదిలీపై వెళ్తున్న ఆయనకు ఉమ్మడి మండలాల సెక్రటరీలు అందరూ కలిసి మంగళవారం పూలమాలతో శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా సెక్రటరీలు మాట్లాడుతూ మేము కొత్తగా వచ్చినప్పుడు మాకు పని విధానం తెలిసేది కాదని ఆయన మాకు దగ్గర ఉండి సలహాలు తగు సూచనలు ఇచ్చి పని చేయించుకునే వారని వారన్నారు ఆయన చూపిన పని విధానంలో మాకు మొదటి గురువు ఆయన సెక్రటరీలు సంబోధించారు ఈ సందర్భంగా కొంతమంది సెక్రటరీలు కూడా బదిలీపై వెళ్లారని ఎంపీడీవో మనోహర్ అన్నారు జల్లపల్లి ఫారం సెక్రెటరీ రాజేశ్వరి కొడిచర్లకు, హంగార్గ ఫారం సెక్రెటరీ నిర్మల వర్ని మండలం అంతాపూర్ గ్రామానికి బదిలీ అయ్యారు అక్కడి నుంచి వినోద్ కు జల్లా పల్లి ఫారం కు బదిలీ పదవి బాధ్యతలు చేపట్టారు మండల పరిషత్ కార్యాలయంలోని వీరభద్రప్ప టైపిస్ట్ బోధన్ కు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా బదిలీ అయిన వారందరికీ అధికారులు సెక్రెటరీ అందరూ కలిసికరణంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కోటగిరి ఉమ్మడి మండల అధికారులు సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేత

**కోటగిరి, జూలై 23, ప్రజా జ్యోతి.**



కోటగిరి మండల కేంద్రంలోని జరీనా కాలనీలో నివసిస్తున్న చాంద్ కూతురు వివాహానికై తన వంతు గా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని జల్లపల్లి ఫారం , గ్రామానికి చెందిన మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ హకీమ్ అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, గ్రామ అధ్యక్షుడు ఆనంద్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 2,50,000 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు

**ఆర్మూరు, జూలై 23, (ప్రజా జ్యోతి )**



నందిపేట్ మండలం మారంపల్లి గ్రామానికి చెందిన అర్రే చంద్ర బ్రైన్ లో రక్తం గడ్డ కట్టడంతో నరాల సంబంధ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వారికి శాస్త్ర చికిత్స అవసరమని వైద్యులు తెలపడంతో వారి భర్త గంగాధర్ ఆర్థిక స్తోమత అంతగా లేకపోవడంతో ,స్థానిక గ్రామ కాంగ్రెస్ నాయకులు విషయం తెలుసుకొని స్పందించి వెంటనే ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి కి చేరవాణిలో మాట్లాడుతూ శాస్త్ర చికిత్స గురించి తెలుపగానే ఆయన వెంటనే స్పందించి వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి 2,50,000 రూపాయలు ఇప్పించడం జరిగింది. అలాగే బాధితురాలి ఆరోగ్య పరిస్థితితుల గురించి అడిగి వినయ్ కుమార్ రెడ్డితెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు..తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు.

## పోచారం భాస్కర్ రెడ్డి

# జన్మదిన వేడుకలు

**కోటగిరి, జూలై 23, ప్రజా జ్యోతి.** పోతంగల్ మండలంలోని పోచారం భాస్కర్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కొత్త పాత కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి భాస్కర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ కార్యకర్తలు కోరుకున్నారు.



# వికలాంగుల పట్ల చిన్నచూపు సహించరానిది

**తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షుడు బద్ధ సాయిలు**

**నిజామాబాద్ జూలై 23 ప్రజాజ్యోతి (బ్యూరో):** వికలాంగులను చిన్నచూపు చూడడం సరైన పద్ధతి కాదని తాము ఐఏఎస్ పైలెట్లు అనే విషయాల పైన ట్విట్టర్ లో పోస్ట్ చేసిన అతి ఖరీదైన ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని వికలాంగులందరికీ క్షమాపణ చెప్పాలని నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బద్ధ సాయిలు అన్నారు మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులను మోసం చేస్తున్నాయని తాము కూడా సమాజంలో అందరితో సమానంగా జనాభా ప్రాతిపదికన ఒక రాజకీయ నాయకుని గెలుపోటములను శాసించే స్థాయిలో ఉన్నామని అది మరిచి అతి ఖరీదైన టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హెలిక్యాప్టర్లు తిరిగిన స్మితా సబర్వాల్ వికలాంగులను చిన్నచూపు చూస్తూ ఐఏఎస్ కి పనికిరారు విమానం నడపగలరా ఆపరేషన్లు చేయగలరా అని అడగడం సిగ్గుచేటని ఇకనైనా తాను చేసిన తప్పును తెలుసుకొని వికలాంగులకు క్షమాపణ చెప్పాలని వికలాంగులను సమాజంలో సకలాంగులుగా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలంగాణ వికలాంగుల వేదిక ప్రధాన కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ సభ్యులు రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై కి సన్మానం

**కోటగిరి, జులై 23, ప్రజా జ్యోతి**

కోటగిరి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ హకీమ్ మంగళవారం ఎస్సై సందీప్ ను మొదటిసారి కలిసిన సందర్భంగా ఆయనకు పూలమాలతో శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఎస్సై ని మొట్టమొదటిసారిగా కలిశాను ఆయనతో కొన్ని గ్రామ సమస్యలు విషయాలు మాట్లాడాలని ఉద్దేశంతోనే ఆయనను కలవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట-అంగన్వాడి బాటలో చిన్నారులకు అక్షర అభ్యాసం

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 23 :**

గ్రామపంచాయతీ పరిధిలో గల అంగన్వాడి కేంద్రాల్లో అమ్మమా ట అంగన్వాడి బాటలో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి నిర్వహించారు. మంగళవారం రెంజల్ మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో ఆధ్వర్యంలో ర్యాలీ అక్షరాభ్యాసం కార్యక్రమాలను చేపట్టారు. అంగన్వాడి కేంద్రాల్లో నేర్పించే ప్రీస్కూల్లో వచ్చిన వాటిపై అవగాహన కల్పించి బుక్స్ అందించడం తోపాటు పోషకాహారం కూడా అందించడం జరిగిందన్నారు. గర్భిణీ బాలింతలకు కూడా పోషకాహారానికి సంబంధించిన వివరాలను తెలిపారు. బాలింతలు పిల్లలకు తల్లిపాలను తప్పనిసరిగా అందించాలన్నారు. ఈనెల 26వ తేదీన హైదరాబాద్లో ఆర్బిఎస్పి నిజాంబాద్ వారి ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్ లో గుండె వ్యాధి నిర్ధారణ చికిత్సలను 0-18 సంవత్సరాల వారికి చికిత్సలను చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, సిసి శ్యామల,



అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రజిత, రాజ్యలక్ష్మి, పద్మ, గర్భిణీ,బాలింతలు, చిన్నారుల, తల్లిలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారి ఎంపీ ఓ మారుతి కి ఘనంగా సన్మానం

**మాజీ కోపం సభ్యులు డాక్టర్ ఎంఏ హకీమ్**

**కోటగిరి, జూలై 23, ప్రజాజ్యోతి.**

కోటగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న అధికారిక ఎంపీ ఓ మారుతి ఆరు సంవత్సరాల నుంచి ఇక్కడ పనిచేసే ప్రతి గ్రామంలో సేవలందించినందుకు ఆయనకు మంగళవారం మండల మాజీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ ఎంఏ హకీమ్ ఆయనకు పూలమాల వేసి చాలువతో సత్కరించారు ఎంపీ ఓ మారుతి వర్ని మండలానికి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు కోటగిరి ఎంపీఒ గా వర్ని మండలం నుంచి బదిలీ పోయి వచ్చిన చందర్ ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఓ మారుతి ఆరు సంవత్సరములు నుండి కొత్తగా వచ్చిన సెక్రటరీలకు పని విధానాన్ని చూపిస్తూ అందరితో కలుపుకుపోయేవాడని ఆయన అన్నారు



అధికారులకు బదిలీలు తప్పవని ఎక్కడ ఉన్నా తన సేవలు చేసి మంచి పేరు సంపాదించు కోవాలన్నారు ఈ కార్యక్రమంలో జల్లా పల్లి ఫారం మాజీ సర్పంచ్ ముక్తార్, దేవి సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపీ ఓ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన సన్మానం

**కోటగిరి, జూలై 23, ప్రజా జ్యోతి**

కోటగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటగిరి లో పనిచేస్తున్న ఎంపీ ఓ మారుతికి నూతనంగా వచ్చిన ఎంపీగా బదిలీపై వచ్చిన ఆయనకు పూల గుచ్చాలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్ట మనోహర్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా ఈ దగ్గర గ్రామాలలో సమస్యలను దృష్టికి తీసుకువస్తే గ్రామంలో ఉన్న సెక్రటరీ ద్వారా పరిష్కరించే వారిని ఆయన అన్నారు కొత్తగా వచ్చిన సెక్రెటరీ లో కూడా పని రాకుండా పని విని విధానాలు తెలియజేసే వారిని ఆయన అన్నారు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన చందర్ గ్రామాలలో సెక్రటరీల వద్ద మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మనోహర్, కోటగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షాహిద్, గ్రామ అధ్యక్షులు అనంత్, ఎంపీ ఓ మారుతి, ఎంపీ ఓ చందర్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్మర్పల్లిలో జిల్లా అదనపు కలెక్టర్ విస్తృత తనిఖీలు

**ఆర్మూర్,జూలై 23 (ప్రజా జ్యోతి)**





కమ్మర్పల్లి మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మంగళవారం పర్యటించి విస్తృత తనిఖీలు చేశారు. కస్తూరిబా బాలికల పాఠశాల,ప్రజా పాలన సేవ కేంద్రం, కమ్మర్పల్లిలో పల్లె ప్రకృతి వనం,నాగపూర్ లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. వన మహోత్సవంలో భాగంగా కమ్మర్పల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నాగపూర్ వరద కాలువ ప్లాంటేషన్లో మొక్కలు నాటారు.... కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రాజ శ్రీనివాస్ ఏపీవో విద్యానంద్ కమ్మర్పల్లి గ్రామ సెక్రెటరీ శాంత కుమార్ మండల టిఏ మంజుల రాణి,ఫీల్డ్ అసిస్టెంట్ రమా నాగపూర్ గ్రామ సెక్రెటరీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు ఆగస్టు నెల నుండి ఇస్తానన్న జీవనభృతిని స్వాగతిస్తున్నాం

**తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యూ) పోరాటాల ఫలితంగానే బీడీ కార్మికులకు పెన్షన్ సూర్య శివాజీ**

**నిజామాబాద్ జూలై 23 ప్రజాజ్యోతి (బ్యూరో):**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ బీడీ కార్మికులకు ఆగస్టు నెల నుండి ఇస్తానన్న జీవనభృతిని తాము స్వాగతిస్తున్నామని,సూర్య శివాజీ అన్నారు.
జక్రాన్ పల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సూర్య శివాజీ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే బీడీ కార్మికులందరికీ 4 వేల రూపాయలు చేయూత పథకం కింద జీవనభృతి ఇస్తామని హామీ ఇచ్చారని, తాము అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచిపోయినా ఇయ్యకపోవటంతో ఎప్పుడు ఇస్తారు అని ఎదురు చూస్తున్న కార్మికులకు నిరాశనే ఎదురయిందని, బీడి పరిశ్రమ సరిగా నడవక, పని లేక, పని దినాలు లేక కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఇటువంటి తరుణంలో పోరాటం తప్ప వేరే మార్గం లేదని భావించిన తెలంగాణ ప్రగతి శీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని రకాల బీడీ కార్మికులకు మరియు ప్యాకింగ్ కార్మికులకు నెలసరి వేతన ఉద్యోగస్తులకు,చాటన్, బట్టి వాళ్ళు, క్లర్క్ మరియు బీడీ కమిషన్ దారులందరికీ ఎలాంటి ఆంక్షలు లేని చేయూత పథకం కింద జీవన భృతి 4 వేలు ఇవ్వాలని మా యూనియన్ రాష్ట్ర కమిటీ జూలై నెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు తెలంగాణలో గల అన్ని జిల్లా



కేంద్రాలలో కార్మికులతో ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి కలెక్టర్ల ద్వారా, యూనియన్ తరపున మెమోరండంతో పాటు, కార్మికుల వ్యక్తిగత దరఖాస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పంపించడం జరిగిందని తెలిపారు.ధర్నా కార్యక్రమంలో వేలాది మంది బీడీ కార్మికులు పాల్గొన్నారని,మా యూనియన్ పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్రమంత్రి సీతక్క ఆగస్టు నెల నుండి చేయూత పథకం కింద జీవన భృతి ఇస్తామని ప్రకటించారని,ఈ ప్రకటనను మా యూనియన్ తరపున మేము స్వాగతిస్తున్నాం అన్నారు. మంత్రి ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు నెల నుండి ఎలాంటి ఆంక్షలు లేని జీవనభృతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్న లేనట్లయితే మరో ఉద్యమానికి అవసరమైతే చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేయవలసి వస్తుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేపీ గంగాధర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎం సుప్రియ, బీడీ కార్మికులు వి.దేవకళ, ఎస్.నీల, దివ్య, జే.జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పాలనాధికారి ఆకస్మిక పర్యటన

**పాఠశాలలు, పీ.హెచ్.సీ పనితీరు పరిశీలన**

**సిరికొండ,జూలై 23 ప్రజా జ్యోతి (ప్రతినిధి) :**



మారుమూల ప్రాంతమైన సిరికొండ మండలంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం పర్యటించి విస్తృత తనిఖీలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రజా పాలన సేవా కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాల తదితర వాటిని ఆకస్మికంగా సందర్శించి వాటి పనితీరును నిశితంగా పరిశీలన జరిపారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆశ్రమ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాలలను, వాల్గోట్ కలాన్ గ్రామంలోని జెడ్పి హైస్కూల్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను పరిశీలించారు. తాగు నీటి వసతి, కిచెన్ షెడ్, క్లాస్ రూమ్స్, వరండా తదితర వాటిని పరిశీలించిన కలెక్టర్, పనులు పూర్తయిన వాటికి తక్షణమే ఎం.బీ రికార్డు చేయాలని అధికారులను ఆదేశించారు. తుది దశలో ఉన్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, వేగవంతంగా పూర్తి చేయించాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ఉపాధ్యాయుల హాజరు గురించి వాకబు చేశారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న బోధనా తీరును పరిశీలించారు. డిజిటల్ విధానంలో కొనసాగుతున్న విద్యా బోధనతో పాఠాలు సులభతరంగా ఆకళింపు చేసుకోగల్గుతున్నామని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా గణితం, సామాన్య శాస్త్రం పాఠ్యంశాలు సులభంగా అర్థమయ్యేందుకు డిజిటల్ క్లాస్ రూమ్ ఉపకరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలువురు విద్యార్థుల నోట్ బుక్స్ చెక్ చేసి, వారికి అందిస్తున్న బోధన తీరును గమనించారు. వార్షిక పరీక్షల్లో అందరూ 10 జీపీఏ సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ బడులలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే కాకుండా విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులు అందించడం జరుగుతోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, ఏకాగ్రతతో చక్కగా చదువుకుని తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఏవైనా సందేహాలు ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. గణితం సబ్జెక్టు పట్ల అనవసర భయాన్ని వీడాలని, నిజానికి ఇతర సబ్జెక్టుల కంటే గణితమే సులభమని హితబోధ చేశారు. గణితంలో పట్టు సాధిస్తే, టెన్త్ తరువాత ఇంటర్, డిగ్రీ వంటి వాటిలోనూ రాణించేందుకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. కాగా, సిరికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కౌంటర్, అవుట్ పేషంట్, ఇన్-పేషంట్ విభాగాలు, వివిధ వార్డులను సందర్శించారు. మధుమేహం, రక్తపరీక్షలు చేస్తున్న తీరును పరిశీలించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు సగటున ఎంతమంది రోగులు వస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యుల కొరత ఉన్న చోట కాంట్రాక్టు పద్ధతిన డాక్టర్ల నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, వసతి గృహాలను కనీసం వారానికి ఒకసారైనా వైద్యులు సందర్శించి విద్యార్థులతో పాటు బోధన, బోధనేతర సిబ్బందికి సైతం ఆరోగ్య పరీక్షలు జరపాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎంపిడిఓ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రజాపాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు సమకూర్చిన సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సాయాగౌడ్, మండల ప్రత్యేక అధికారి నాగురావ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం, పంచాయతీరాజ్ ఈ ఈ శంకర్ నాయక్, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, తాసిల్దార్ రవీందర్రావు తదితరులు ఉన్నారు.



# శ్రీ మహాంకాళిమ్మ మాత ఆషాడ బోనాల ఉత్సవాలు

**గంభీరావుపేట్ పూసల సంఘం...**

**సిరిసిల్ల: జూలై 23(ప్రజా జ్యోతి)**





శ్రీ మహాలక్ష్మి. వరలక్ష్మి. సమేత మహాంకాళిమ్మ మాత ఆషాడ మాసం బోనాలు గంభీరావుపేట్ గ్రామనికి చెందిన అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వస్తున్న నేపథ్యంలో మంగళవారం పూసల సంఘం నుండి బోనాలు పండుగ ఘనంగా జరుపుకోవడం జరిగింది.. గ్రామం లో వున్న ప్రజలు కుటుంబ సభ్యులు అందరు సుఖ: సంతోషాలతో ఆయుర ఆరోగ్యాలతో క్షేమం గా ఉండాలన్నీ. ఈ కాలంలో వర్షాలు మంచిగా కురువ్వాలని ఆ అమ్మవారి దైవకృప అందరికి ఉండాలన్ని అమ్మవారికి పూసల సంఘం నుండి పూజలు చేసి మొక్కులు చెల్లించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఆలయ నిర్మాణ వక్తలు మల్లుగారి నర్సాగౌడ్ ఆలయ పూజారి మేకర్తి శ్రీనివాస్ పూసల సంఘం జిల్లా అధ్యక్షులు ముద్రకొల ఆంజనేయులు, సంఘం అధ్యక్షులు ముద్రకొల రాజేశం, ప్రధాన కార్యదర్శి కావేటి అనిల్, కుమార్ కోశాధికారి గుడ్ల వెంకట్, రాములు గౌరవ అధ్యక్షులు కావేటి సత్యం, కుల సభ్యులు కావేటి దశరథ%శీ%, ముద్రకొల నర్సింలు, కావేటి దేవరాజు, మద్దివేని బాలరాజు, ముద్రకొల రమేష్, సత్యం, మద్దివేని దేవరాజు, రాకేష్, గుడ్ల శంకర్, శ్రీకాంత్, చేని మైసయ్య కుల సభ్యులు మహిళా సంఘ సభ్యురాలు తదితరులు పాల్గున్నారు..

# ప్రమాదానికి కారణమైన సింగరేణి అధికారులాపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలి

**- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ డిమాండ్**

**రామగిరి, జూలై 23 (ప్రజాజ్యోతి) :** ఆర్జీ-3 ఏరియాలోని ఒసిపి-2లో జరిగిన ప్రమాదానికి కారణమైన సింగరేణి అధికారులాపై హత్యా నేరం కింద కేసు నమోదు చేయాలనీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సెంటినరీ కాలనీ లో ఒసిపి-2లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డిలతో కలిసి పరామర్శించారు. సింగరేణి అధికారుల తప్పిదలవల్లే ప్రమాదం జరిగిందని, సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తప్ప కార్మికుల రక్షణ, సంక్షేమాన్ని యాజమాన్యం మరిచిందన్నారు. కార్మికుల ప్రమాదానికి సింగరేణి అధికారులు బాధ్యత వహించాలని, బాధ్యులపై హత్య నేరం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు సింగరేణి వ్యాప్తంగా ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు వారి అర్హతకు తగ్గ ఉద్యోగం కల్పించాలన్నారు. బీజేపీ పార్టీ తరఫున ఈ సంఘటనను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఆయన వెంట పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, గొట్టముక్కల సురేష్ రెడ్డి, మెరుగు హనుమంతు గౌడ్, క్యాతం వెంకటరమణ, పెద్దపల్లి రవీందర్, రామగిరి మండల పార్టీ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, తోట్ల రాజు, కందుల రమేష్, రసూరి అరుణ్ తదితరులు పాలుగోన్నారు.

